ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

శ్రీ శారద నృత్య నికేతన డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం 26వ వార్షికోత్సవ కూచిపూడి నృత్య ప్రదర్శన రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్‌వీ రమణ, ఆర్.గిరిధర్ (ఐపీఎస్) విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కూచిపూడి నృత్యప్రదర్శను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. అనంతరం కూచిపూడి నృత్యకారిణుల ప్రదర్శన ఆకట్టుకున్నది.

– రవీంద్రభారతి, సెప్టెంబర్ 22

బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి

అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన యువజన సంఘం నాయకులు

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 22: బోరబండ డివిజన్ వీకర్‌సెక్షన్‌లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఏడీ మధు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ విగ్రహానికి పుష్పాంజలి నిర్వహించటం ఇది 106వ వారం అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సహకారంతో వీకర్ సెక్షన్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కార్యక్రమంలో మధు, విజయకుమార్, వెంకటాద్రి, బలరాం, రమేశ్‌నాయక్, చెన్నయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్
- పలుచోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 22 : నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. ఆదివారం రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్ కూడలిలో 8 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధితో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నానని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చోటు, బషీర్, వినోద్, కె.నాగరాజు, రాకేశ్, అరుణ్, వెంకటేశ్‌గౌడ్, ధనుజ,అహ్మద్,వాజిద్, సురేందర్, అర్షద్, ఘని, రమేశ్, లక్ష్మయ్య, ప్రవంతి, బేగం, రమక్క, మల్లేశ్, బసప్ప, శ్రీను, ఫ్రాంక్లిన్, తదితరులు పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌లో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎమ్మెల్యే మాగంటితో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, బీఆర్ఎస్ నాయకులు

వీకర్‌సెక్షన్ కాలనీలో..

ఎర్రగడ్డ : సీఎం సహాయ నిధి నుంచి బోరబండ డివిజన్‌కు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అందజేశారు. డివిజన్‌లోని వీకర్‌సెక్షన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేశానన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఎంతో ఆదరణ పొందాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, నాయకులు విజయకుమార్, ఏడీ మధు, యూసుఫ్, బాబూరావు, గౌస్, ఫయాజ్‌ఖాన్, దేవమణి, మేరి, అజయ్, రమేశ్‌యాదవ్, లడ్డు, రమేశ్‌నాయక్, బాబూనాయక్, వసంతరావు, వెంకటాద్రి, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 22: నిరంతరం ప్రజల్లో ఉంటూ కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు, పదవులు దక్కుతాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రంపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ సంబంధించిన విషయాలకు కేటీఆర్‌కు వివరించారు. పార్టీలో అందరికీ అవకాశాలు కల్పించేలా చూస్తామని కేటీఆర్ పేర్కొన్నట్లు గుర్రంపల్లి యాదగిరి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో పాశం నరేందర్ రెడ్డి, గుర్రంపల్లి రాము తదితరులున్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు గుర్రంపల్లి యాదగిరి తదితరులు

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

- అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 : యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యాదవ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యాదవ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఏ వృత్తిలో ఉన్నా నైపుణ్యం ఎంతో అవసరమన్నారు. యాదవ విద్యార్థులు, ఉద్యోగులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని, తద్వారా ఆయా రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం యాదవ ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. యాదవ్స్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ. శరత్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు డేగల శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి అరుణ్ యాదవ్, కన్వీనర్ రవి చంద్ర యాదవ్, జితేంద్ర యాదవ్, మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అంబేద్కర్ పార్కులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ వందన తదితరులు

మణికొండ, సెప్టెంబర్ 22: ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ వందన పేర్కొన్నారు. మణికొండ మున్సిపాలిటీ 4వ వార్డు హుడా కాలనీ అంబేద్కర్ పార్కులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రతపై కాలనీ వాసులకు కౌన్సిలర్ అవగాహన కల్పించి కాలనీని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమం లో కాలనీ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావు, ఎర్రన్న, లింగం గౌడ్, శ్యామ్, సూపర్‌వైజర్లు సాజిద్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నవ్యనాటక సమితి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగుతున్న 49వ అఖిల భారత సంగీత, నృత్య పోటీలలో భాగంగా 4వ రోజు ఆదివారం ప్రత్యేక సంచికను వక్తలు జి. వసుంధర, డాక్టర్ కళాకృష్ణ, కె. సాగరరావు, వాసా గోపీనాథరావు ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ సంగీత, నృత్య గురువులు పాల్గొని యువ ఔత్సాహిక కళాకారులకు పలు అంశాలపై ప్రసంగాలతో వివరించారు. – తెలుగు యూనివర్సిటీ

ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ క్లబ్‌కు నూతన భవనం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 : ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ క్లబ్‌కు వచ్చే ఏడాదికల్లా నూతన భవనాన్ని ప్రారంభిస్తామని క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వైవై రెడ్డి తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుళ ప్రయోజనాలతో క్లబ్ నిర్మాణం జరుగుతున్నదని, ఇందులో క్లబ్ సభ్యులతో పాటు సీనియర్ సిటిజన్లు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అనంతరం పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. సమావేశంలో క్లబ్ కార్యదర్శి కె. రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షురాలు జయప్రదారెడ్డి, కోశాధికారి మధుసూదన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు రాజమహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు డాక్టర్ వైవై రెడ్డి

30న సచివాలయ ముట్టడికి తరలండి

హిమయత్‌నగర్, సెప్టెంబర్ 22: ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ, క్రీమిలేయర్ అమలు కోసం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న సచివాలయం ముట్టడించనున్నట్లు దళిత బహుజన పార్టీ జాతీయాధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని దళితులను రాజ్యాధికారంలోకి రానీయకుండా అడ్డుకునేందుకే వర్గీకరణ పేరుతో దళిత జాతులపైన సామాజిక దాడి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన విద్య, ఉద్యోగ, ఉపాధి, జీవన సామాజిక హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వేసిన మంత్రుల కమిటీని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ముట్టడికి దళిత వర్గాలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సమావేశంలో మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు పి.సుశీంద్ర, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కృష్ణస్వరూప్ తదితరులు

తెలంగాణ అక్యూపంక్చర్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం అక్యూపంక్చర్ వైద్యాన్ని గుర్తించి మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆక్యూపంక్చర్ ఆక్యూప్రెషర్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.ఎన్.సుధీర్, ప్రధాన కార్యదర్శి డా.పీఎస్ సాగర్, కోశాధికారి గొల్ల సుభాష్ డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం 2018లో ఆక్యూపంక్చర్‌ను ఆరోగ్య సంరక్షణ వ్యవస్థగా ఆమోదించిందన్నారు.

అన్ని వర్గాలకు అండగా ఉంటా..: కార్పొరేటర్

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 22: డివిజన్ పరిధిలోని హౌలియ దాసరి సంఘం సభ్యులు ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శ్మశానవాటిక సుందీకరణ, ప్రహరీ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ పనులను చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. త్వరలోనే అన్ని సమస్యలపై జీహెచ్ ఎంసీ అధికారులతో సమావేశమై పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనగొండి కిరణ్, ఏ.దాసు, డీ. దాసు, బాబు. సుదర్శన్, జంగయ్య, శ్రీను, నాగరాజు, రాంబాబు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన హౌలియ దాసరి సంఘం సభ్యులు

కానిస్టేబుల్ సాయికుమార్‌కు నివాళి

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 22: బోరబండ ఠాణాలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సాయికుమార్ శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం సాయికుమార్ సంతాప సభను పీఎస్ సమీపంలోని సర్దార్ సర్వాయిపాపన్న కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్, ఠాణా సిబ్బంది, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు పాల్గొని సాయికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ తన రెండు నెలల గౌరవ వేతనాన్ని సాయికుమార్ కుటుంబానికి అందజేస్తానని ప్రకటించి చెక్కును ఎస్‌హెచ్‌ఓకు అందజేశారు.

సాయికుమార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పోలీస్ సిబ్బంది, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు

'కావాలనే సమావేశాన్ని అడ్డుకుంటున్నారు..'

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 : బంజారాహిల్స్ డివిజన్‌లోని అన్ని వర్గాలను ఒక్కతాటిపైకి తెచ్చేందుకు కాలనీ అసోసియేషన్ ఏర్పాటు చేసుకుంటే కొందరు అడ్డుకుంటున్నారని నరసింహ భగవాన్ టెంపుల్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. బాలనర్సింగ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. నూతనంగా ఏర్పడిన తమ అసోసియేషన్ సమావేశాన్ని బంజారాహిల్స్ రోడ్ నంబర్12లోని ఎన్బీటీనగర్‌లో ఆదివారం నిర్వహించుకునేందుకు పోలీసులు అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి కొన్ని గంటల ముందు లేదని చెప్పారని పేర్కొన్నారని తెలిపారు. డివిజన్‌లోని అన్ని వర్గాల ప్రజలు సంఘటితమవుతారన్న ఉద్దేశంతోనే మేయర్ తెరవెనుక ఉండి అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా సంఘటితమవుతామని ఆయన స్పష్టం చేశారు.

గురువులను గౌరవించాలి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 22 :గురువులను గౌరవించడం మన భారతీయ సంస్కృతిలో ఓ భాగమని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి అన్నారు.తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విద్యార్థులకు మార్గ నిర్దేశానికి మార్గం చూపుతారన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ,ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువందనం,గురురత్న, అభ్యుదయ పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించారు.భారత్ ఆర్ట్స్ అకాడమీ,ఏబీసీ నిర్వాహకుడు లయన్ కె.వి రమణారావు,లలితారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి,నాట్యగురువు పశుమర్తి శేషుబాబు, పి.రమాదేవిలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పలువురు గురువులకు గురురత్న,అభ్యుదయ పురస్కారాలను బహూకరించారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 22 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాతంరాయి ప్రాంతానికి చెందిన నాగరాజు(45) భార్య పిల్లలతో నివసిస్తూ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం నాగరాజు ఇంటి పక్కనే ఉంటున్న అత్తగారింటికి భార్యాపిల్లలను పంపించాడు. అనంతరం ఆదివారం ఉదయం నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో భార్య తన కొడుకును పంపించగా ఇంటి లోపలి నుంచి డోర్ లాక్ చేసి ఉన్నది. దాంతో అతడు కిటికీలో నుంచి చూడగా ఉరేసుకుని ఉన్నాడు. ఈ విషయాన్ని కుటుంబసభ్యులు పోలీసులకు తెలుపడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి భార్య దివ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

వెంగళరావునగర్, సెప్టెంబర్ 22: ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట లోని సత్యం థియేటర్ నుంచి మైత్రీ వనం వెళ్లే దారిలోని బ్లూఫాక్స్ హోటల్ సమీపంలో పుత్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే 108కు సమచారం అందించారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని పరీక్షించగా అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడికి సుమారు 30 ఏండ్లు ఉండవచ్చునని మూడు రోజులుగా ఇక్కడే పుట్‌పాత్‌పై ఉంటున్నాడని.. అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు ఎస్ఆర్ నగర్ పోలీసులను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు.

భారీ వర్షానికి బండ్లగూడ అతలాకుతలం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఇండ్లల్లోకి మోకాలు లోతున చేరిన వర్షపు నీరు
- అదివారం వరకు వర్షపు నీటిలో పలు కుటుంబాలు
- స్పందించని అధికారులు

బండ్లగూడ, సెప్టెంబర్ 22 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి కాలనీలు జలమయమయ్యాయి. గంటపాటు ఏకధాటిగా కురిసి వర్షానికి రోడ్లు, లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో చెరువులు, కుంటలను తలపించాయి. అనేక కాలనీల్లో చెట్లు నేలకొరిగాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో అంధకారం చోటు చేసుకుంది. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అదివారం మధ్యాహ్నం వరకు సైతం వర్షపు నీరు ఇండ్లలోనే ఉండటంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాపోయింది. పలువురు అనేకమార్లు ఫోన్ చేయగా శానిటేన్ సిబ్బంది వచ్చి తూతూ మంత్రాంగా పనులు చేసి వేళ్లి పోయారు. కాగా మిడ్‌సిటీ, సిరివిల్లాస్, లూనేట విల్లాస్, పిరంచెరువు, షిర్డీ సాయిబాబా కాలనీ, భాగ్యనగర్ కాలనీ, అభ్యుదయనగర్, వీరాబ్రహ్మాంద్రకాలనీ తదితర కాలనీల్లో వర్షపునీటితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కిస్మత్‌పూర్, బండ్లగూడ, హైదర్షాకోట్ హిమయాత్ సాగర్, దర్గాఖలీజ్‌ఖాన్ తదితర గ్రామాల్లో అర్ధరాత్రి వరకు విద్యుత్ లేక నానాఅవస్థలు పడ్డారు.

మిడ్‌సిటీలో కుంటను తలపిస్తున్న వర్షపు నీరు

పిరంచెరువు గ్రామంలో ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు

పత్తాలేని మాన్‌సూన్ సిబ్బంది...

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండు రోజులుగా వర్షం పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ మాన్‌సూన్ సిబ్బంది మాత్రం ఎక్కడా కనిపించలేదు.

అధికారుల నిర్లక్ష్యం..

భారీ వర్షంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు అధికారులకు ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదివారం సైతం ఇండ్ల ముందు వర్షపు నీరు వెళ్లకపోవడంతో ఇబ్బందులు తప్పలేదని పేర్కొంటున్నారు. సిరి లేవుట్‌లో మధ్యాహ్నం వరకు నీరు ఉండటంతో కాలనీవాసులే స్వయంగా రంగంలోకి దిగి నీరు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

మీడిసిటీ కాలనీలో వర్షపు నీటితో నిండిన ఇల్లు

మాజీ సీఎం అఖిలేశ్ సమక్షంలో ఎస్పీలో చేరిక

అఖిలేశ్ యాదవ్‌తో నిత్యకల్యాణ్ యాదవ్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 : జూబ్లీహిల్స్‌కు చెందిన సామాజికవేత్త దండుబోయిన నిత్య కల్యాణ్ యాదవ్ ఆదివారం సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో సమాజ్‌వాది పార్టీ అత్యధిక స్థానాలు గెల్చుకున్నట్లే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధిక స్థానాల్లో గెలిచేలా కృషి చేస్తామన్నారు.

వ్యక్తి అదృశ్యం

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 22 : శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని ఎయిర్‌పోర్టు కాలనీకి చెందిన చెట్ల చంద్రయ్య(65) ఈనెల 13న ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. ఆచూకీ తెలిసిన వారు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

అదృశ్యమైన చంద్రయ్య(ఫైల్)

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఆగిన అభివృద్ధి పనులు

- పునాదుల వద్దే నిలిచిపోయిన జీహెచ్ఎంసీ కార్యాలయ భవనం
- అదే స్థితిలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణం

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 22 : కాంట్రాక్టర్లు పనులు చేయకపోవడంతో యూసుఫ్‌గూడ సర్కిల్‌లో జీహెచ్ఎంసీ అధికారులు చేపడుతున్న అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్నెళ్లు గడుస్తున్నా ఆయా అభివృద్ధి పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉండిపోయాయి. ఫలితంగా ఈ ఏడాది అందుబాటులోకి వస్తుందనుకున్న జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయ సొంత భవనం పునాదుల వద్దే నిలిచిపోయింది. అంతేకాకుండా గత ప్రభుత్వం పేదల వివాహాలు, పండుగలు, ఫంక్షన్‌లు ఘనంగా జరుపుకునేందుకు నిర్మించతలపెట్టిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల పనులు సైతం ఆగిపోయాయి. దీంతో ఫంక్షన్ హాల్స్‌పై నియోజకవర్గ ప్రజలు పెట్టుకున్న ఆశలు అడియాసలైనట్లైంది.

ఒకప్పుడు వార్డుగా ఉన్న యూసుఫ్‌గూడ.. పునర్విభజనలో భాగంగా జీహెచ్ఎంసీ సర్కిల్‌గా అవతరించి నగర పాలక సంస్థలో 19వ సర్కిల్‌గా కొనసాగుతున్నది. కాగా యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయం నేటికీ నాటి వార్డు ఆఫీస్‌లోనే కొనసాగుతుండటంతో సొంత భవనం నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా రూ. 5.95 కోట్లతో సర్కిల్ కార్యాలయం పక్కనే ఉన్న పాత సెట్విన్ కార్యాలయ స్థలంలో నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. రెండేండ్ల క్రితం భవన నిర్మాణాన్ని ప్రారంభించిన అధికారులు పునాదులు, బేస్‌మెంట్ వద్ద పనులను నిలిపివేశారు. మరోవైపు ఎన్నికలు రావడం.. ప్రభుత్వం కూడా మారడంతో పనులు అటకెక్కాయి. దీంతోపాటు వెంగళరావునగర్ డివిజన్ అయ్యప్ప గ్రౌండ్‌లో రూ. 5.50 కోట్లతో చేపడుతున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనులు.. రహ్మత్‌నగర్ డివిజన్‌లో రూ.3 కోట్లకుపైగా నిధులతో చేపడుతున్న హెచ్ఎఫ్ నగర్ ఫంక్షన్ హాల్ పనులు సైతం అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

పునాదుల వద్దే నిలిచిపోయి